




పిల్లలందరూ బడిలో ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : బడికి వెళ్లే వయస్సు గల పిల్లల్లో ఏ ఒక్కరూ బడి బయట వుండకూడదని, అందరూ బడికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్, సంభందిత అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని శంకరన్ వీడియో కాన్ఫరన్స్ హాలు నుంచి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, ఎంఇఒలు, సంబంధిత ఇంజనీరింగ్ అధి కారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరుగుతున్న మన బడి నాడు- నేడు అభివృద్ధి పనుల పురోగతి , జగనన్న విద్యా కానుక కిట్స్ పంపిణీ, ఐఎఫ్‌పి డిజిటల్ బోర్డ్స్ ఏర్పాటు, జగనన్న గోరుముద్ద తదితర కార్యక్రమాల అమలుపై సమీక్షించి సూచనలు చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్ ఎస్ఈలు రంగవర ప్రసాద్, అశోక్ కుమార్, ఐటిడిఏ పిఓ మందా రాణి, ఐసిడిఎస్. పిడి హేనా సుజన్, జిల్లా వొకేషనల్ అధికారి మధుబాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

'మేకపాటి'కి స్వపక్షంలో ఝలక్..!

◆సీనియర్ నేతల వ్యతిరేక స్వరం

◆ఓ వైపు సొంత ఇల్లు..మరో వైపు సొంత నేతల తాకిడి

◆రసవత్తరంగా ఉదయగిరి రాజకీయం

ఉదయగిరి రాజకీయం ఈ సారి మేకపాటి కుటుంబానికి సవాల్‌గా మారనుంది. 40 సంవత్సరాల నుంచి నియోజకవర్గంలో చక్రం తిప్పుతోన్న ఆ కుటుంటానికి సొంత ఇంటిలో, స్వపక్షంలో వ్యతిరేకులతో సతమత మౌతోంది. మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి వైసిపి నుంచి టిడిపికి రావడం, ఉదయగిరి టికెట్ ఆశించిన వైసిపి నేతలకు చుక్కెదురు కావడంతో రెండు పక్షాలు మేకపాటి రాజారెడ్డికి వ్యతిరేకంగా మారాయి. సొంత ఇల్లు, సొంత నేతల వ్యతిరేక స్వరం వినిపిస్తున్నారు. 2024 ఎన్నికలు మేకపాటి కుటుంబానికి సవాల్‌గా మారాయి.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఉదయగిరిలో మేకపాటి కుటుంబానికి సవాల్ కనిపిస్తోంది. 1983 సీనియర్ నేత మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఇక్కడ నుంచి తమ రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. అటు తరువాత ఇతర ప్రాంతాలకు వెళ్లడంతో ఆయన సోదరులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఉదయగిరి నియోజకర్గంలో మేకపాటి కుటుంబ రాజకీయాలు నడుపుతున్నారు. ఇటీవల కాలంలో ఆత్మకూరు నియోజకవర్గం నుంచి ఆ కుటుంబం రాజకీయాలు చేస్తుంది. రాజమోహన్‌రెడ్డి తన ఇద్దరు కుమారులతోపాటు, తన సోదరులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి రాజకీయాల్లోకి తీసుకొచ్చారు. ఇప్పుడు తాజాగా మరో సోదరుడు మేకపాటి రాజారెడ్డి ఉదయగిరి నుంచి పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. కుటుంబంలో కొందరు రాజకీయాల్లో ఉండడంతో మరికొందరు వ్యాపారాల్లో స్థిరపడ్డారు. ఇప్పుడు అవసరాలను బట్టి ఒక్కొక్కరును రాజకీయాల్లో దింపుతున్నారు. తన తరువాత తన కుమారుడు మేకపాటి గౌతమ్‌రెడ్డిని ఆత్మకూరు నుంచి రంగంలోకి దింపారు. ఆయన మరణం అనంతరం మరో కుమారుడు విక్రమ్‌రెడ్డిని తీసుకొచ్చారు. ఉదయగిరిలో తమ సోదరులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి నాలుగు సార్లు ఎంఎల్ఏగా గెలిచారు. ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలతో ఆయన టిడిపి వైపు వెళ్లారు. ఉదయగిరిలో తమ రాజకీయాలు కొనసాగించడానికి బెంగుళూరులో వ్యాపారంలో స్థిరపడ్డ మరో సోదరుడు మేకపాటి రాజారెడ్డిని తీసుకొచ్చారు. 2024లో ఆయన ఉదయగిరి అభ్యర్థిగా ఉండనున్నారు.



మేకపాటి రాజారెడ్డి

"మేకపాటి"కి సొంతవారితో చిక్కులు..!

మేకపాటికి కుటుంబానికి 2024 ఎన్నికల్లో సొంత వారితోనే చిక్కులు కనిపిస్తున్నాయి. మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి టిడిపికి వెళ్లడంతో వైసిపికి చెందిన ముఖ్యనేతలు టికెట్ ఆశించారు. మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, మెట్టుకూరు ధనంజయరెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, చేజర్ల సుబ్బారెడ్డిలు టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నం చేశారు. ముఖ్యమంత్రి వద్ద రాయబేరాలు జరిపారు. సీనియర్ నేత మేకపాటి రాజమోహన్‌రెడ్డి తన కుటుంబం నుంచి ఉదయగిరి చేజారకూడదని కీలకనిర్ణయం తీసుకున్నారు. తొలుత మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కుమార్తె రచనారెడ్డి, ఆమె భర్త పేర్లు ముందుకొచ్చినా చివరి క్షణంలో వెనక్కితగ్గారు. టికెట్ ఆశిస్తున్న నేతలంతా ఉదయగిరి తమదేనని సంతోషపడ్డారు. చివరికి మేకపాటి రాజారెడ్డి పోటీకి సిద్ధం కావడంతో స్వపార్టీలో టికెట్ ఆశించిన నేతలంతా మేకపాటికి వ్యతిరేకంగా మారారు. ఇటీవల రాజారెడ్డి పరిచయ కార్యక్రమంలోనూ నేతలు ఎవరూ కనిపించలేదు. మేక పాటి కుటుంబం ఆహ్వానిం చకపోవ డంతో తాము రాలేదని చెబుతు న్నారు. వీరంతా మేక పాటి కుటుంబానికి వ్యతిరేకంగా పనిచేయనున్నట్లు తెలుస్తోంది. సొదరులు మేకపాటి చంద్రశేఖ ర్‌రెడ్డి టిడిపిలో చేరి, వైసిపిని ఓడిస్తామని, ఉదయగిరిలో టిడిపిని గెలిపి స్తామని చెబుతు న్నారు. మేకపాటి కుటుం బంపైనా వైసిపిలోని కొందరు నేతలు, టిడిపి నేతలు ఓడించడానికి సర్వం సిద్ధం చేసు కుంటున్నారు.

'మేకపాటి' వ్యూహమేమిటి..!

ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి రాజమోహన్‌రెడ్డి తమ సత్తా చాటాలని వ్యూహాలు రచిస్తున్నారు. ప్రస్తుతం ఆత్మకూరు, ఉదయగిరి స్థానాల్లో మేకపాటి కుటుంబం ఆధీనంలోనే ఉంది. మారిన రాజకీయ పరిస్థితుల్లో వారికి సవాల్‌గా మారాయి. రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత, స్థానిక రాజకీయ పరిస్థితుల్లో మేకపాటి పరిస్థితి ఏమిటనేది చూడాలి. ఉదయగిరిలో ఎంఎల్ఎ, ఇద్దరు మాజీ ఎంఎల్ఎలు మేక పాటికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. వైసిపి నుంచి ముఖ్యనేతలు వ్యతిరేకంగా మారారు. ఇలాంటి పరిస్థితుల్లో మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఎలాంటి వ్యూహాలతో ముందుకు వెళతారనే ఆసక్తి జిల్లా వ్యాపితంగా నెలకొంది. ఏం జరుగుతుందో చూడాలి.

కోవూరు సహకార చక్కెర కర్మాగారాన్ని తెరిపించండి..!

అఖిలపక్ష రైతు సంఘాలు వినతి

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు సహకార చక్కెర కర్మాగారాన్ని తెరిపించి సహకార రంగంలోనే నడిపించాలని సుగర్ ఫ్యాక్టరీ పరిరక్షణ కమిటీ కన్వీనర్ గండవరపు శ్రీనివాసులు అన్నారు. సోమవారం సుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఫ్యాక్టరీ నడవడం ప్రారంభించిన తర్వాత వందలాది రైతు కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడ్డాయన్నారు. ఫ్యాక్టరీకి చెరకు తోలే ఎడ్ల బండ్లవారు, ట్రాక్టర్ యజమానులు, కార్మికులు, రోజువారి కూలీల కుటుంబాల జీవనానికి వారి జీవన పరిస్థితులు మెరుగుకు ఫ్యాక్టరీ ఎంతో సహకారిగా ఉంటుం దేదన్నారు. నెల్లూరు బాంబే రోడ్ పక్కనే సీజన్లో ఎంతో సందడిగా ఉండేదన్నారు. అకస్మాత్తుగా ఫ్యాక్టరీ నష్టాల్లోకి పోయి మూతపడిం దన్నారు. దానికి కారణం రైతులు కాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకార చక్కర ఫ్యాక్టరీల పట్ల అనుసరించిన విధానాలు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీకి ఎన్నికైన బాడీ లేకుండా చేసి పర్సన్ ఇన్‌ఛార్జ్‌లను వేసి నడపటం ఫ్యాక్టరీ ఎండిల అవినీతికి అంతులేకుండా పోవడం కారణమన్నారు. ఫ్యాక్టరీ అభివద్ధికి ఎండిలు ఎటువంటిచర్యలు తీసుకోలేదన్నారు. 6.47 మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుకు శ్రద్ధ చూపలేదని ఈ కారణాలతో ఫ్యాక్టరీ మూత పడిందన్నారు. రైతులు విధిలేని పరిస్థితిలో చెరకు వేయటం మానేశారని ఫ్యాక్టరీ నుండి రావాల్సిన బకాయిల కోసం పలు ఆందోళన చేసి రాబట్టు కున్నారని అన్నారు. రైతులు వరి పంట వైపు మళ్లారన్నారు. ఆ పంట అమ్మకాల్లో ఎదురైన దెబ్బలతో వరి నుంచి చాలామంది రైతులు తప్పుకొని చేపలగుంటలకు తమ పొలాలను లీజుకి ఇచ్చారన్నారు. చేపల పెంపకంకు లీజుకు తీసుకున్న వారి కూడా నష్టాలు వచ్చాయన్నారు. నష్టాలు రావడంతో లీజులు కట్టలేక పొలాలు వదిలేశారన్నారు. ఎన్నికల వచ్చిన ప్రతిసారి రాజకీయ నాయకులు చక్కెర కర్మాగారాన్ని తెరిపిస్తామని వాగ్దానాలు చేస్తూ వచ్చారన్నారు. గత ఎన్నికల్లో తాము అధికారులకు వస్తే షుగర్ ఫ్యాక్టరీని పునర్ధించు తామని పాద యాత్రలో బుచ్చిరెడ్డిపాలెం సభలో జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. ఆ వాగ్దానం తుంగలో తొక్కి ఇప్పుడు ఫ్యాక్టరీకి లిక్విడిటర్‌ను వేసి ఫ్యాక్టరీ రియల్ ఎస్టేట్ దారులకు అమ్మే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అనంతరం ఫ్యాక్టరీ లిక్విడేటర్ అంజిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో చెరకు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సూర్యనారాయణ, రైతు సంఘం రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య, జిల్లా నాయకులు చంద్ర రాజగోపాల్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, రైతు నాయకులు షేక్ షాన్‌వాజ్, అఖిలపక్ష రైతు నాయకులు గంగపట్నం రమణయ్య, తెలుగు రైతు నాయకులు మెట్టు విజయకుమార్ రెడ్డి, జనసేన నాయకులు గుడి హరి రెడ్డి, చప్పడి శ్రీనివాస్ రెడ్డి, షుగర్ ఫ్యాక్టరీ షేర్ హోల్డర్స్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

టోల్ ప్లాజా నిర్మాణ పనులు నిలిపివేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు + నగర పరిధిలోని కనపర్తిపాడు వద్ద టోల్ ప్లాజా నిర్మాణం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నేషనల్ హైవేస్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను అఖిలపక్షం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు దామా అంకయ్య, నగర మేయర్ పొట్లూరి స్రవంతి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు ఉన్నారు. నాయకులు మాట్లాడుతూ గతంలో రెండు సార్లు టోల్ ప్లాజా నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదనలు తీసుకొచ్చినప్పుడు అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పనులను అడ్డుకున్నా మన్నారు. ఆ పోరాటానికి ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సైతం మద్దతు తెలియజేశారన్నారు. టోల్‌ప్లాజా నిర్మాణ పనులు నిలిపివేసినప్పటికీ తిరిగి మళ్లీ ఇప్పుడు ఆ పనులు ప్రారంభి స్తున్నారన్నారు. అధికార పార్టీ నాయకులు వాస్తవాలను, అవాస్తవాలుగా చూపిస్తూ టోల్ ప్లాజా నిర్మాణం జరగడం లేదని ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో టోల్ ప్లాజా నిర్మాణం జరిగితే ఎదురైయ్యే సమస్యలను ,ఇబ్బందులను నేషనల్ హైవేస్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు నాయకులు వివరించారు. సమస్యపట్ల సానుకూలంగా స్పందించిన పి.డి. ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్ళి టోల్‌ప్లాజా నిర్మాణ పనులను నిలిపివేసేందుకు తన శక్తి మేరకుకృషి చేస్తామని హామీ ఇచ్చారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంపై అవగాహన

నెల్లూరు : ప్రజలకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ ఎం హరినారాయణన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో ఆంధ్ర ప్రదేశ్ నూతన, పునరుద్ధరణ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (నెడ్క్యాప్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. నెడ్క్యాప్ ప్రాజెక్టు డైరెక్టర్ రామలింగయ్య, ఎలక్ట్రిక్ వాహన కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వైద్యాధికారికి అభినందనలు

నెల్లూరు : నూతనంగా అడిషనల్ డియంహెచ్ఓగా బాధ్యతలు స్వీకరించిన ఎయిడ్స్ అండ్ లెప్రసి, క్షయ నివారణ అధికారి డాక్టర్ అమరేంద్రనాథ్ రెడ్డి ని కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీ.హెచ్.పీ) జిల్లా శాఖ మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. సోమవారం డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో ఏడిఎంఅండ్‌హెచ్ఓ ఛాంబర్‌లో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిశారు. పూర్వ ఎ.డి.యం.హెచ్.ఓ డా.వెంకట ప్రసాద్, జిల్లా పీ.హెచ్.పీ కన్వీనర్ శాఖవరపు వేణుగోపాల్, జి.శేషయ్య, సి.వీరయ్య, యు.రాందాసు, ఎన్.ప్రసాద్, జి.శివకుమార్ ఉన్నారు.

'యువగళం' పాదయాత్రలో 'కోటపాటి'

ప్రజాశక్తి - కందుకూరు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో ప్రముఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్ధనరావు తాను సైతం అంటూ లోకేష్ తో కలిసి అడుగేశారు. సోమవారం కొండపి నియోజకవర్గం పాదయాత్రలో ఉన్న నారా లోకేష్ తో కలిసి కోటపాటి ముందుకు సాగారు. రాను న్నది టిడిపి యేనని, రాష్ట్రంలో సాగుతున్న అరాచక పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని నారా లోకేష్ కోటపాటి కి సూచించారు. కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు,ఎంఎల్సి కంచర్ల శ్రీకాంత్, టిడిపి యువ నాయకులు ఇంటూరి రాజేష్ ఉన్నారు.



పాదయాత్రలో నారా లోకేష్‌తో కోటపాటి జనార్ధన్‌రావు

నేడు మహిళా పోరు యాత్ర

ప్రజాశక్తి - కందుకూరు : ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన మహిళా పోరు యాత్ర ప్రచార జాత కందుకూరు పట్టణానికి సోమవారం రాత్రికి చేరుకుంది. మద్యం, మత్తు పదార్థాలను నిషేధించాలని, మహిళలు,బాలికలపై జరుగుతున్న దాడులను అరి కట్టాలని కోరుతూ ప్రచార జాత నిర్వహిస్తున్నట్లు ఐద్వా కార్యదర్శి ఎస్‌కె మల్లిక తెలి పారు. నేడు కందుకూరు ఉప్పు చెరువులో జనరల్ బాడీ సమావేశం నిర్వహిం చను న్నట్లు తెలిపారు. జనార్ధన్ కాలనీ, సుందరయ్య నగర్‌లో సమావేశాల అనం తరం రాజ్‌మహల్ సెంటర్‌లో సభ జరుగుతందని తెలిపారు. జయప్రదం చేయాలని కోరారు.

కరపత్రాలు ఆవిష్కరణ


ప్రజాశక్తి-కందుకూరు : ఉలవపాడు మండలంలోని రామయపట్నం, చాకిచెర్ల మూడు మసీదులలో గుడ్లూరు మండలం తేట్టు, గుడ్లూరు కొత్తపేట , కొండముడుసుపాలెం ఆరు మసీదులలో మొత్తం తొమ్మిది మసీదులలో హర్ దిల్ మే వైఎస్ఆర్ హం సబ్ జగన్ కె సాత్ కార్యక్రమం నిర్వహించారు మైనార్టీ జోనల్ ఇంచార్జ్ సయ్యద్ హంజా ఉస్మానియా , జిల్లా వక్ బోర్డ్ సభ్యులు సంధాని భాష మాట్లాడారు. ఇమామ్ మౌజన్లకు గౌరవ వేతనం ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇంకా మరికొన్ని మసీదుల్లో ఇమామ్లకు మౌజనులకు గౌరవ వేతనము ఇవ్వాలని ముస్లిం సోదరులు వినతి అందజేశారు. కందుకూరు పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఎస్కే రఫీ, యువ నాయకులు, రహీం ,బాబు ఉన్నారు.

పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి-ఉలవపాడు : మండల పరిధిలోని ఎంపీపీ ఎస్ ఎన్ హెచ్ పి పాఠశాల లను సోమవారం మండల విద్యాశాఖ అధికారి ఎం వి ప్రసాద్ రావు నాడు నేడు కార్యక్రమంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలకు మంజూరైన నిధులను పనుల గురించి ఆయన పరిశీలించారు. పాఠశాల ఆవరణలు తనిఖీ నిర్వహించి విద్యార్థుల హాజరు శాతాన్ని రికార్డులను పరిశీలించారు .

టమోటాల కోసం బారులు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు రైతు బజార్లో సబ్సిడీ టమోటాల కోసం ప్రజలు సోమవారం బారులు తీరారు. టమోటా ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజలకు కొనడం కష్టతరంగా మారింది. కందుకూరు రైతు బజార్లో టమోటాల ధర కిలో రూ. 125 అమ్ము తున్నారు. దీంతో టమేటా కాయలు కొనడం కష్టంగా మారడంతో ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి సూచన మేరకు రైతు బజారులో కిలో రూ. 50 వంతుల టమోటాలు విక్రయించడానికి శ్రీకారం చుట్టారు. సబ్సిడీ టమాటాలు అమ్మే రోజు ప్రజలు బాలు తీరి వాటికోసం పడిగాపులకయడం కనిపించింది. సబ్సిడీ టమాటాలు ప్రతిరోజు అందుబాటులో ఉండటం లేదు.



మాదక ద్రవ్యాలతో భవిష్యత్తు నాశనం : డిఎస్‌పి

ప్రజాశక్తి-కందుకూరు : యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని డిఎస్‌పి ఎ. రామచంద్ర సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో పోలీసు శాఖ , విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై బయాలజీ ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం ఎంఇఒ-2 కె సుబ్బారెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగింది. డిఎస్‌పి రామచంద్ర మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల మత్తుకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటుదన్నారు. మాదక ద్రవ్యాలు తొలుత సరదాగా ఉంటాయని, మెల్లగా దానికి బానిసలై పోతారన్నారు. మత్తులో ఏం చేస్తున్నారో కూడా తెలియని స్థితిలోకి వెళ్లిపోతారన్నారు. మాదక ద్రవ్యాలను వాడినా, విక్రయించినా, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నా, రవాణా చేస్తున్నా సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఉపవిద్యాశాఖాధికారి ఎ. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు క్రమశిక్షణ పై అవగాహన కల్పించి చెడు వ్యసనాలు భారిన పడకుండా చూడాలన్నారు. ఎస్ఐ ఎస్ కె ఎండి హనీఫ్ మాట్లాడుతూ డ్రగ్స్‌కు అలవాటు పడిన వారి మెదడు మొద్దుబారి, తాము ఏమీ చేస్తున్నారన్న విషయాన్ని మరిచిపోయి, విచక్షణ కోల్పోయి, తల్లిదండ్రులను ఎదిరిస్తూ, ప్రేమ పేరుతో బాలికలను వేధిస్తూ, పోక్సో నేరస్థులుగా మారుతున్నారని వివరించారు. అనంతరం డిఎస్‌పి రామచంద్రను శాలువాతో ఘనంగా సత్కరించారు.



మాట్లాడుతున్న డిఎస్‌పి రామచంద్ర

లోకేష్‌ను కలిసిన టిడిపి నేతలు

ప్రజాశక్తి - లింగసముద్రం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా కందుకూరు నియోజకవర్గంలో ప్రవేశించి లింగస ముద్రంలోని వెంగళాపురం క్యాంప్ దగ్గర ఉన్న లోకేష్‌ను మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు,టిడిపి నాయకురాలు, మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు గుడూరి కల్పన కలిశారు. లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందజేసి సంఘీభావం తెలిపారు.



లోకేష్‌ను కలిసిన టిడిపి అధ్యక్షులు గోపాలరావు, మాజీ ఎంపిపి కల్పన

'వేముల' కృతజ్ఞతలు

ప్రజాశక్తి - లింగసముద్రం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఉమ్మడి ప్రకాశం జిల్లాలోకి ప్రవేశించిన సందర్భంగా రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద కందుకూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ స్వాగత ఏర్పాట్లు చేశారు. లోకేష్‌కు స్వాగతం చెప్పేందుకు ఏర్పాట్లు చేసిన కార్యక్రమంలో పాల్గొని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాదయాత్రను విజయ వంతం చేశారు. దీంతో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు మండల పార్టీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టిడిపికి పూర్వ వైభవం తీసుకురావాలని వేముల గోపాలరావు పిలుపునిచ్చారు.



వేముల గోపాల్‌రావు, టిడిపి మండల అధ్యక్షులు

సెల్‌ఫోన్లు రికవరీ

నెల్లూరు : జిల్లా వ్యాప్తంగా పోగొట్టుకున్న మొబైల్స్‌ను పోలీసులు సాంకేతిక పద్ధతిని వినియోగించుకుని రూ.65 లక్షల విలువ చేసే 270 సెల్‌ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేస్తున్నట్లు ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రికవరీ చేసుకున్న సెల్‌ఫోన్స్‌కు బాధితులకు అందజేశారు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితులు పోలీసు స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేదని, 9154305600 ఫోన్ నెంబరకు ఒక్క సందేశం పంపించిన వెంటనే ఫిర్యాదు చేయాల్సిన వెబ్‌సైట్ లింక్ వస్తుందన్నారు. ఈ లింక్‌ను క్లిక్ చేసిన వెంటనే గూగుల్ ఫారం ఓపెన్ అవుతుందన్నారు. పూర్తి వివరాలు నింపిన వెంటనే దర్యాప్తు ప్రారంభం అవుతుందన్నారు. అడిషనల్ ఎస్‌పి హిమవతి ఉన్నారు.

ఆశా వర్కర్లపై నిర్బంధం సరికాదు : సిఐటియు

-నెల్లూరు : ప్రభుత్వం ఆశా వర్కర్ల పోరాటంపై నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టివివి ప్రసాద్, కె. అజయ్ కుమార్ ఓ ప్రకటనలో ఖండించారు. ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) 18న చలో డిఎంహెచ్ఓ కార్యాలయానికి పిలుపు నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమాన్ని భగ్నం చేసే క్రమంలో రాష్ట్ర స్థాయి అధికారులు ఆశా వర్కర్లకు జులై 17 నుండి 25వ తేదీ వరకు ఎలాంటి పర్మిషన్లు ఇవ్వవద్దని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎటువంటి నిరసన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అనుమతులు ఇవ్వొద్దంటూ క్రింది స్థాయి అధికారులకు ఉత్తర్వులు జారీ చేయడం దుర్మార్గమన్నారు. ఈ ఆదేశాలు ప్రభుత్వ అప్రజాస్వామిక, నిరంకుశత్వ చర్యలకు నిదర్శన మన్నారు. ప్రభుత్వ బెదిరింపులకు వెరవకుంట కార్యక్రమానికి హాజరై ధర్నాను విజయవంతం చేయాలని వారు ఆశా వర్కర్లకు పిలుపునిచ్చారు. వారికి సిఐటియు అండగా ఉంటుందన్నారు.

భ.ని.కా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక 32వ డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీ నగర్ ప్రాంతంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెరకుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు కొండా ప్రసాద్, ఎస్‌కె ఖలీల్‌లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి నుంచి రాష్ట్ర ప్రభుత్వం అడ్డదారిలో వాడుకున్న నిధులను తిరిగి జమ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న క్లెయిం‌లను పరిష్కరించాలన్నారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన అధ్యక్ష,కార్యదర్శులుగా మణికుమార్, నందకుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మణి, రాజా పలువురు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



వాహనం ప్రారంభం


నెల్లూరు : నెల్లూరు నగరంలోని ములకలపల్లి జాషువా రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరధ్యాయసు పరదైసువాహనాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ కిషోర్ మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా ఈ వాహనాన్ని ప్రారంభిం చామన్నారు. కులమతాలకు అతీతంగా ఎవరికైనా చనిపోయినటువంటి మృతదే హాలను తీసుకెళ్లడానికి ఈ వాహనం పూర్తిగా ఉచితంగా అందిస్తున్నా మన్నారు. దీనిని నెల్లూరు నగర ప్రజలు ఉపయోగిం చుకోవాలన్నారు.



టిడిపి కార్యకర్తలపై హత్యాయత్నం

ఒకరి పరిస్థితి విషమం.. - మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : టిడిపి కార్యకర్తలను వైసిపి కార్యకర్త కారుతో గుద్ది హత్య చేసేందుకు యత్నించిన ఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకొంది. బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలా వున్నాయి. మండలంలోని చింతోపు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు మహీంద్ర, గోపిలను అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు లేబూరు బాలాజీ కారుతో గుద్ది హత్య చేసేందుకు ప్రయత్నించాడు. సొంత పని మీద మహేంద్ర, గోపి బైక్ పై సౌత్ ఆములూరు వెళ్లి వస్తుండగా లేబూరు బాలాజీ వెనుక వైపు నుంచి కారుతో బలంగా గుద్దాడు. దీంతో మహేంద్ర, గోపి రోడ్డు పక్కన పడిపోయారు. అయితే 'మీరు ఇంకా బతికే వున్నారా అంటూ బాలాజీ మళ్లీ వారిపైకి కారు ఎక్కించే ప్రయత్నం చేశాడు. ఈ ప్రమాదంలో మహేంద్ర, గోపి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వీరిని చికిత్స కోసం నెల్లూరు రూరల్ మండలం చింతారెడ్డిపాలెంలోని నారాయణ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం గోపి ఆరోగ్య పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నట్లు తెలిసింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న టిడిపి కార్యకర్తలను మాజీ మంత్రి సోమిరెడ్డి పరామర్శించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. టీడీపీ కార్యకర్తలను కారుతో గుద్ది హత్య చేసేందుకు యత్నించిన ఘటన సంచలనంగా మారింది. ఈ ఘటనతో ప్రస్తుతం గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో ఎప్పుడు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కొంటాయోనని గ్రామస్తులు ఆందోళన చెందు తున్నారు. నిందితుడు స్థానిక సర్పంచ్ కుమారుడు అని తెలిసింది.



బాధితులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి చంద్రమోహన్ రెడ్డి

'స్పందన' ఫిర్యాదులకు పరిష్కారం

నెల్లూరు : ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని, ఫిర్యాదులు పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. కార్యాలయంలోని ఎ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని "డయల్ యువర్ కమిషనర్" కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్ ను నేరుగా మాట్లాడారు. ప్రజల నుంచిఅర్జీలను కమిషనర్ స్వీకరించారు.



నెల్లూరులో..

ఎస్‌పి కార్యాలయంలో... నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించిన స్పందనలో ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి 105 ఫిర్యాదులు స్వీకరించారు.

కందుకూరు : మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో 13 అర్జీలు వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చారని కమీషనర్ ఎస్ మనోహర్ తెలిపారు.స్పందన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం

నెల్లూరు : జిల్లాలోని జగనన్న కాలనీల్లో చేపట్టిన ఇళ్ల నిర్మాణాల్లో దశలవారీగా పురోగతితో పాటు నిధుల వినియోగం ఎక్కువగా జరిగేలా, నిర్ధేశించి లక్ష్యం మేరకు క్షేత్రస్థాయిలో పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ నుంచి ఎంపిడిఒలు, హౌసింగ్ డిఇలు,ఎఇలు, సచివాలయ ఇంజి నీరింగ్ అసిస్టెంట్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచేందుకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, అధికారులు ఇంటి నిర్మాణాలు పూర్తి చేయించేందుకు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

మహిళలపై వేధింపులను అరికట్టాలి

ప్రజాశక్తి-గుడ్లూరు : మహిళలపై వేధింపులు అరికట్టాలని వివక్ష విడనాడాలని గుడ్లూరు మండల ఐద్వా కార్యదర్శి సుంకర విజయలక్ష్మి డిమాండ్ చేశారు. సమాజంలో పురుషులతో సమానంగా ఉన్న మహిళలపై ఆచరణలో వేధింపులు హత్యలు, అత్యాచారాలు నిత్య కత్తిమై ఉన్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 16 నుంచి 18 వ తారీఖు వరకు ఐద్వా ఆధ్వర్యంలో నెల్లూరు నుంచి ప్రారంభించిన జాతా 18న గుడ్లూరు చేరుకుంటున్న సందర్భంగా కార్యదర్శి ఎస్ విజయలక్ష్మి మాట్లాడారు. ఈ జాతాలు నెల్లూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివకుమారి, ఎస్కే మస్తాన్వి, సహాయ కార్యదర్శి మున్వర్ సుల్తానా నాయకత్వం ఊహిస్తున్నారు. గుడ్లూరు బస్టాండ్ సెంటర్ నుంచి రెవెన్యూ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా ఖర్చు చేయాలి

ప్రజాశక్తి-కందుకూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్‌సి కార్పొరేషన్ నిధులు, ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా అమలయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి , ఎంఎల్‌సి నారా లోకేష్ బాబుకు పొన్నలూరు మండలం మాలపాడు పంచాయతీ పరిధిలో ఎంఎల్ఎ డోలా బాలవీరాంజనేయ స్వామితో కలిసి వినతిపత్రం నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే అ , కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి దువ్వూరి రమేష్ చంద్ర అందజేశారు. స్పందించిన లోకేష్ బాబు మాట్లాడుతూసబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించి ఎస్సీలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే జగన్‌రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిన 27 సంక్షేమ పథకాలను తిరిగి కొనసాగిస్తామన్నారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులతో పాటు అభివద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.



లోకేష్ బాబుకు వినతిపత్రం అందజేస్తున్న గోచిపాతల మోషే

నేడు బాస్కెట్ బాల్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు : ఉమ్మడి ప్రకాశం జిల్లా సబ్ జూనియర్ బాల బాలికల బాస్కెట్‌బాల్ సెలక్షన్స్ నేడు కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతాయని బాస్కెట్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ టి సుబ్బారావు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు పాల్గొనాలని కోరారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 21 నుంచి 23 వరకు జరిగే ఎనిమిదో సబ్ జూనియర్ రాష్ట్ర చాంపి యన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని సూచించారు. ఈ పోటీలు తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురంలో జరుగుతాయన్నారు.

ఇళ్ల స్థలాలు చూపించాలని నిరసన



ప్రజాశక్తి-వరికుంటపాడు : సుమారు 25 ఏళ్ల క్రితం తమకు ఇచ్చిన ఇంటి నివేశన పట్టాలకు సంబంధించి ఇంతవరకు హద్దులు చూపకపోగా వాటిని పట్టించుకున్న నాథుడే లేడని, మండలంలోని రజకులు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట తమ సమస్యను తెలిపారు. తహశీల్దార్ సయ్యద్‌జక్రుల్లాను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. వాస్తవాలను పరిశీలించి న్యాయం చేస్తానని తహశీల్దార్ వారికి హామీనిచ్చారు.

గృహ నిర్మాణాలు వేగవంతం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో హౌసింగ్. డిఇఇ నటరాజన్‌తో కలిసి హౌసింగ్ సిబ్బంది సచివాలయం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జగనన్న ఇళ్ల పనులు వేగవంతంగా పూర్తి చేయించాలని వారికి సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ధరల పెరుగుదలపై నిరసన



ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రజలకు నిత్యావసర ధరలు కొని తినే పరిస్థితులు కరువయ్యాయని 26వ డివిజన్ టిడిపి ఇన్‌ఛార్జ్ గాలాజు శివాచారి పేర్కొన్నారు. పెరిగిన నిత్యావసర ధరలను నిరసిస్తూ నెల్లూరు నగరంలోని మద్రాస్ బస్టాండ్ వద్ద ఉన్న కూరగాయల మార్కెట్ దగ్గర నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు 26వ డివిజన్ టిడిపి ఇన్‌ఛార్జి శివాచార్య ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. నెత్తిన గ్యాస్ సిలిండర్ పెట్టుకుని, కూరగాయలు ధరించి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు బాగుపడాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వాల్సిందే. టిడిపి అధికారంలోకి వస్తే ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మిర్చి రవి, హరీష్ తదితరులున్నారు.

బియ్యం వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కప్పరాళ్ల తిప్ప గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు కాండ్ర సతీష్ నాయుడు ముందుకు వచ్చారు. ఏడాది కాలం నుండి విద్యార్థులకు భోజనానికి అవసరమైన బియ్యాన్ని అందిస్తున్నారు. యువనేస్తం సభ్యులు సోమవారం కళాశాలకు విచ్చేసి మధ్యాహ్న భోజనానికి అవసరమైన పది బస్తాల బియ్యాన్ని అందజేశారు. కాండ్ర సతీష్ నాయుడు యువనేస్తం ద్వారా కళాశాలకు సహాయం అందిస్తున్న సతీష్ నాయుడుకు కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బాపట్ల వెంకటయ్య, పిట్ల ప్రదీప్, మత్స్యకార యువత ప్రకాష్, కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

నోట్‌పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని సింగనపల్లి మెయిన్ ప్రాథమిక పాఠశాల, ఏపిలగుంట మెయిన్ ప్రాథమిక పాఠశాల, టి.ఎస్.పేట ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు సోమవారం నోటు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి పసుపులేటి వెంకటమ్మ సేవాసంస్థ కమ్మవారిపల్లి, పోరుమామిళ్ల మండలం, కడప జిల్లా, వసుధ ఫౌండేషన్, హైదరాబాదు వారి సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏపిలగుంట మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు మాట్లాడుతూ కడప జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు గడ్డం వెంకటరమణ, శ్రీనివాసులు, విశ్రాంత ఉపాధ్యాయులు శేషయ్య సహకారంతో తమ పాఠశాలకు ప్రతి సంవత్సరం నోటు పుస్తకాలు అందిస్తున్నారని తెలిపారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామసుబ్బయ్య, వెంకటసుబ్బయ్య, కమిటీ చైర్మన్ ఈటే మాధవ, మౌనిక, వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, సహోపాధ్యాయులు రవీంద్రారెడ్డి, వీరభద్రకుమారి, తదితరులున్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్కూల్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి కల్పన విద్యార్థులకు స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలల్లో విద్యార్థులకు హిమోగ్లోబిన్ టెస్ట్ నిర్వహించామని వైద్యాధికారి డాక్టర్ కల్పన తెలిపారు. ప్రతి పాఠశాలలో ప్రతినెలా హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి, రక్తహీనతతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తామన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి-కావలిరూరల్ : జగనన్నకు చెబుదాం స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కారం మార్గం చూపుతామని కావలి తహశీల్దారు మాధవరెడ్డి తెలిపారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా నాలుగు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో వచ్చే ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వచ్చిన అర్జీలను నిబంధన ప్రకారం పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి-కావలిరూరల్ : మండల పరిధిలోని రుద్రకోట గ్రామంలో అయ్యప్ప స్వామి దేవస్థానంలో జరుగుతున్న బిల్డింగ్ పనులను ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సోమవారం పరిశీలించారు. అయ్యప్ప స్వామి దేవస్థాన నిర్మాణ పనులకు సంబంధించి పలు సూచనలు తెలియజేశారు. అయ్యప్ప స్వామి దేవస్థానం ఆలయ నిర్మాణ పనులతో పాటు పరిసరాలను కూడా పరిశీలించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

2025 నాటికి టిబీ నిర్మూలనే ధ్యేయం

ప్రజాశక్తి-వరికుంటపాడు : 2025 నాటికి సంపూర్ణ టిబీ నిర్మూలన జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు వరికుంటపాడు వైద్య అధికారులు కరిష్మా, అయిషా తెలిపారు. నిక్షయ్ మిత్రలో భాగంగా 14 మంది టిబీ వ్యాధిగ్రస్తులకు అదనపు పౌష్టిక ఆహారంకు సంబంధించిన బాస్కెట్లను సోమవారం అందజేశారు. జిల్లా క్షయ నివారణ అధికారి అమర్నాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పిహెచ్ఎస్ మురళి, టిబీ సూపర్‌వైజర్ బోగ్గుల వెంకటేశ్వర్లు, పలువురు ఎఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలోని ఎస్‌వివిఎస్ మార్కెటింగ్ డెవలప్ ప్రైవేట్ లిమిటెడ్ హెడ్ హోమ్ వారి ఆధ్వర్యంలో చండీహోమం పూజలను వేద పండితులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూమి పూజ, స్థల శుద్ధి, గ్రామాభివృద్ధి, సర్వజన శ్రేయస్సు కోసం ఈ వేద పండితుల ద్వారా ఈ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, మార్కెటింగ్ అసోసియేట్స్, పరిసర గ్రామ ప్రజలు, అమ్మవారి భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

ప్రజాశక్తి-సంగం : పెన్నానది ఒడ్డున వెలసి ఉన్న శ్రీ పోలేరి గంగమ్మ తల్లి ఆలయంలో ఆషాఢమాసం సందర్భంగా అమ్మవారు శాకంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు అమ్మవారికి ప్రత్యేకంగా పల్లకి సేవను నిర్వహించారు.

స్పందన అర్జీలకు పరిష్కారం : ఆర్‌డిఓ

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : స్పందనలో అర్జీలు అందజేసిన అర్జీలను లోతుగా పరిశీలించి తగిన పరిష్కారమార్గాలు చర్యలు తీసుకుంటామని ఆర్‌డిఒ సాదు కరుణకుమారి తెలిపారు. సోమవారం పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని టిడ్కో భవనాలలో రేషన్ మూడు నెలలుగా ఇవ్వడం లేదని దావ పెంచలయ్య, చంద్రా వెంకటయ్య, వల్లూరు రమణారెడ్డి, వజ్రమ్మ తదితరులు ఆర్‌డిఓను కలసి సమస్యను వివరించారు. సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కరిస్తామని ఆర్‌డిఓ తెలియజేశారు. స్పందనలో 21 అర్జీలు వచ్చాయన్నారు.

సచివాలయంలో ఎంపిడిఒ తనిఖీ

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం ఏనుగుల బావి సచివాలయంలో ఎంపిడిఒ నెలకం సుబ్బారావు సోమవారం ఆకస్మిక తనిఖీ చేసి సచివాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు కావల్సిన అన్ని రకాల సర్టిఫికెట్లను పొందేందుకు వలంటీర్ వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. 11 రకాల సర్టిఫికెట్లను ప్రభుత్వం ఉచితంగా ప్రజలకు అందిస్తున్నారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

ప్రజాశక్తి-కొండాపురం : మండలంలోని రేణమాల గ్రామంలో పేకాట స్థావరంపై సోమవారం ఎస్ఇబి ఖాజావలి తన సిబ్బందితో దాడి నిర్వహించారు. ముగ్గురు వ్యక్తులను, రూ.1310 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

మద్యం, మత్తు పదార్థాలను నిషేధించాలి



మర్రిపాడులో..



ఆత్మకూరులో..



అనంతసాగరంలో..

ప్రజాశక్తి-మర్రిపాడు
ఐద్వా ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మహిళల పోరుయాత్ర కార్యక్రమం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా మహిళా కార్యదర్శి మస్తానమ్మ పాల్గొని మాట్లాడుతూ మద్యం, మత్తు పదార్థాల వల్ల యువత చెడుదోవపట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత మత్తు పదార్థాలకు బానిసలై వారి విలువైన భవిష్యత్తును కోల్పోవడమే కాకుండా నైతిక విలువలు మరిచి అత్యాచారాలకు పాల్పడుతున్నారన్నారు. కళాశాలల్లో పని ప్రదేశాలలో వేధింపులు నివారించేందుకు అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేసి నిరంతరం పనిచేసేలా ప్రభుత్వం మానిటరింగ్ చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. దశలవారీగా మద్య నిషేధం అమలు చేస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. మద్యం, మత్తుమందు దొరల మాటలతో యువత జీవితాలను కోల్పోతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు మద్యం, మత్తు పదార్థాలను నిషేధించి మహిళలకు చిన్నాలకు రక్షణ కల్పించే చట్టాలను కఠినంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా త్వరితగతిన విచారించి కఠినంగా శిక్షించాలన్నారు. అలాగే హింస, అశ్లీలత అసమానతలను ప్రేరేపించే చలనచిత్రాలు, టీవీ సీరియల్స్, ఇంటర్నెట్ కార్యక్రమాలు, వెబ్‌సేరిస్ చిత్రాలను నిషేధించాలన్నారు. మహిళలకు ఉపాధి కల్పించి కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఐద్వా 5వ మహిళా జిల్లా అధ్యక్షులు శివకుమారి, శంషాద్ పద్మ జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్ష, కార్యదర్శులు శేషయ్య, వేణు, కన్నయ్య, ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే రషీద్, సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌డి రహమతుల్లా, 5వ మండల అధ్యక్ష కార్యదర్శులు గౌరవం శ్యామలమ్మ, మూలి ప్రమీల, సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, ఐద్వా గ్రామ కార్యదర్శి ఖాసింబీ తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మద్యం, మత్తు పదార్థాలను నిషేధించాలని కోరుతూ సోమవారం ఐద్వా మహిళా పోరుయాత్రను నిర్వహించారు. ఈ మేరకు సోమవారం రావడంతో ఆత్మకూరు ఐద్వా, సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున మహిళల పాల్గొని పోరుయాత్రకు పూలతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ యాత్ర ఆత్మకూరు బైపాస్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్, బిఎస్ఆర్ సెంటర్ మీదుగా సోమశిల సెంటర్ వరకు పోరుయాత్ర ర్యాలీగా కొనసాగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి మస్తాన్ బీ, అధ్యక్షురాలు టి.శివకుమారి మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన మహిళలు సృష్టికి మూలమైన మహిళా ఇంటా బయట, గుడి, బడి, పలు ప్రదేశాలలో అఘాయిత్యాలకు హింసలకు గురవుతున్నారన్నారు. ఎక్కడా కూడా రక్షణ లేని పరిస్థితుల్లో భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. అదేవిధంగా బాలికలపై చిన్నారులపై ఈ మధ్య కాలంలో అత్యాచారాలు లైంగిక వేధింపులు విపరీతంగా జరుగుతున్నాయన్నారు. ఏమిటి వీటికి మూలమని పరిశీలిస్తే మద్యం, మత్తు పదార్థాలు, అశ్లీల చిత్రాలు వీటి వల్ల ఈరోజు యువత చిన్న వయసులోనే చెడు అలవాట్లకు బానిసలై వారి మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని తెలియజేశారు. వరుసలు కూడా లేకుండా మహిళలపై, చిన్నారులపై అత్యాచారాలు చేస్తున్నారని తెలిపారు. ఇవి జరగకుండా ఉండాలంటే మద్యం మత్తు పదార్థాలు నిషేధించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కె.పద్మ, షంషాద్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను హింసను వ్యతిరేకించాలని స్త్రీ జాత జరుగుతుందన్నారు. 28వ తేదీ నుండి ఆగస్టు 8వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో స్త్రీ జాత నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐద్వా పూనుకున్న ఈ జీపుజాతాకు మహిళలందరూ ఏకమై మద్దతు ఇవ్వాల్సిందిగా కోరుతున్నామన్నారు. దేశంలో మహిళలపై దాడులు చిన్నారులపైన హత్యలు, మహిళలపై యాసిడ్ దాడులు విపరీతమైపోతున్నాయని తెలిపారు. ఇవన్నీ ఆపాలంటే మహిళలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఐద్వా టౌన్ కార్యదర్శి గుల్జార్ బేగం, కొండ లక్ష్మమ్మ, ఎస్.పద్మ, వి.పద్మ, సుమతి, మణి, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు గంటా లక్ష్మీపతి, గద్దర్ బాబు, రమణయ్య, బాలాజీ, తదితరులున్నారు.

ప్రజాశక్తి అనంతసాగరం : మద్యం, మత్తు పదార్థాలను నిషేధించాలని ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు జీపుజాతను నిర్వహించారు. ఈ జాతా నెల్లూరు నుండి బయల్దేరి అన్ని గ్రామాలలోని పర్యటించి మహిళా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ కే మస్తాన్‌బీ మాట్లాడుతూ చిన్నారులపై, మహిళలపై రోజురోజుకు హింస విపరీతంగా పెరిగిపోతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై నిర్లక్ష్య ధోరణితో ఉన్నాయని తెలిపారు. యువత మద్యం, మత్తులో మత్తు పదార్థాలకు బానిసలై వారి బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని తెలిపారు. నైతిక విలువలు మరిచి మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారన్నారు. వీటన్నింటికీ ప్రధాన కారణం మద్యం, మత్తు పదార్థాలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చే ముందు నూతన మద్యం పాలసీ తీసుకుని వచ్చి సమూలంగా మద్యంను నిషేధిస్తానని వాగ్దానం చేశారు. కానీ నేడు కల్తీ మద్యంతో విపరీతంగా ప్రభుత్వమే మద్యం షాపులను నిర్వహిస్తుందన్నారు. ఇంతవరకు మద్య నిషేధం అమలు చేయలేదన్నారు. ప్రభుత్వాలు మద్యంను అరికట్టే వరకు ఐద్వా మహిళ సంఘం పోరాటం చేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శివకుమారి, ఆవాజ్ జిల్లా కార్యదర్శి రషీద్ ఐద్వా జిల్లా నాయకులు శంషాద్, పద్మ, సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా, జెవివి నాయకులు వేము పెంచలయ్య, డాక్టర్ సుబ్బరాయుడు, రైతు సంఘం మండల కార్యదర్శి ఉప్పలపాడు మస్తాన్, అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు నాగమణి, సునీత, స్కూల్ స్వీపర్ యూనియన్ నాయకురాలు సరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న మాలేపాటి

అక్రమ మద్యాన్ని అరికట్టండి : మాలేపాటి

ప్రజాశక్తి-కావలి
కావలిలో అక్రమ మద్యాన్ని అరికట్టాలని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు కావలి రూరల్ మండల పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలోని ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కావలి నియోజకవర్గ పరిధిలో బెల్ట్ షాపుల ద్వారా అక్రమ మద్యం ఏరులై పారుతుందని, దీనిని నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అధికారులను సూచించారు. అధికార పార్టీ గ్రామస్థాయి కార్యకర్తల నుండి నియోజకవర్గ స్థాయి నాయకుల వరకు ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు పెట్టుటకు వేలం పాట నిర్వహించి తద్వారా అక్రమ మద్యాన్ని ఏరులైపారిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వారు కనీసం దాడులు చేస్తున్నట్లు ఎక్కడా దాఖలాలు లేవని, చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రభుత్వమే ఎక్సైజ్ శాఖ ద్వారా మద్యం అమ్ముతున్నప్పుడు ఒక్కరికి ఒక్క సీసా ఇస్తున్నప్పుడు బెల్ట్ షాపులకు మద్యం సీసాలు ఎక్కడ నుండి సరఫరా అవుతున్నాయని ప్రశ్నించారు. ప్రభుత్వం ఆదాయం కోసం ఎక్సైజ్ శాఖ వారే ఈ బెల్ట్ షాపుల ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తున్నట్లుగా ఉందన్నారు. ఎక్సైజ్ శాఖ ఇప్పటికైనా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టికొని బెల్ట్ షాపుల ద్వారా అక్రమ మద్యం సరఫరాను అరికట్టాలని కోరారు. అరికట్టని పక్షంలో త్వరలోనే తమ పార్టీ శ్రేణులతో కలిసి భారీగా ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-సంగం
మండల కేంద్రంలోని రాళ్లచెలిక ప్రాంతంలో వెలిసియున్న బాల చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి డ్రై ఫ్రూట్‌లతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆస్తులను కాపాడాలి



ప్రజాశక్తి-ఉదయగిరి : క్రైస్తవ ఆస్తులను కాపాడాలని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డిని బిఎంసిబి సంఘం సభ్యులు కలిశారు. సోమవారం మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి ఆయన స్వగృహంలో చర్చి సంఘ సభ్యులు కలిసి క్రైస్తవ ఆస్తులో జరిగిన అక్రమాలను వివరించి వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఎబిఎం ఆస్తులకు సంబంధించిన విషయం అందుకు సంబంధించిన ఫోటోలు, కోర్టు తీర్పుల గురించి, ఆయనకు క్షుణ్ణంగా వివరించారు. ఇటీవల ఆ భూములను ఎవరూ అమ్మకూడదు.. కొనకూడదు.. అని కోర్టు తీర్పు అమలు చేసిందని అందుకు సంబంధించిన పలు పత్రాలను ఆయన సమర్పించారు. ఇకనుండి తమ క్రైస్తవ ఆస్తులను కాపాడాలని అండగా నిలవాలని వారు కోరారు. స్పందించిన సమన్వయకర్త క్రైస్తవులందరూ ఐకమత్యంగా ఉండి ఆ స్థలాన్ని కాపాడుకోవాలని న్యాయబద్ధంగా నడుచుకోవాలని తన వంతు సహకారాలు ఉంటాయని హామీనిచ్చారు. ఈ సందర్భంగా బిఎంసిబి సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనను సన్మానించి అభినందనలు తెలిపారు.

కార్యకర్తలందరికీ ధన్యవాదాలు



ప్రజాశక్తి-సీతారామపురం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం మహా పాదయాత్ర ఉదయగిరి నియోజకవర్గంలో విజయవంతంగా కొనసాగిందని ఈ పాదయాత్రకు సహకరించిన టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులకు మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలు విసుగెత్తి పోయారని వారికి నేనున్నానంటూ భరోసానిస్తూ యువగళం పాదయాత్రలో ప్రతి ఒక్కరి సమస్యను తెలుసుకుంటూ భావితరాలకు భవిష్యత్తుగా నిలిచిన నారా లోకేష్‌కు అడుగడుగునా ప్రజలు నీరాజనం పలుకుతున్నారన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన సీతారామపురం మండలానికి తాగు, సాగునీరు అందించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీనిపై లోకేష్ సానుకూలంగా స్పందించి టిడిపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉదయగిరి అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామని తెలిపారన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కబ్జాలో ప్రభుత్వ భూమి

ప్రజాశక్తి-మర్రిపాడు
మండలంలోని ఇర్లపాడు రెవెన్యూ గ్రామంలో ప్రభుత్వ భూమిని కబ్జాదారులు ఆక్రమించుకున్నారని సోమవారం స్పందన కార్యక్రమంలో ఐద్వా, సిపిఎం సిఐటియు మండల నాయకులు ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఆనందరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 23 ఏళ్ల నుండి నిరుపేదలు ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ జరుపుకుంటున్నారని వారు తెలిపారు. అయినా కబ్జాదారులు ప్రభుత్వ భూములను కంప్యూటర్ అడంగల్‌లో నమోదు చేయించుకుని పేదలపై దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. భూ కబ్జాదారుల ఆగడాలకు పేదలు భయాందోళనకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వందల ఎకరాల ప్రభుత్వ భూమి భూస్వాముల చేతుల్లో ఉండగా సెంటు భూమిలేని పేదలు ఎలా బతకాలని వారు ప్రశ్నించారు. వెంటనే రెవెన్యూ అధికారులు భూ కబ్జాదారులపై చర్యలు తీసుకొని సాగుచేసుకుంటున్న భూములను ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, ఐద్వా మండల కార్యదర్శి శ్యామలమ్మ, అ ధ్యక్షురాలు మూలి ప్రమీల, మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.

నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలి

- ఎపి వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



రైతులతో మాట్లాడుతున్న మంగళ పుల్లయ్య

ప్రజాశక్తి-అనంతసాగరం
చేజర్ల మండలం కాకివాయి, నాగలేటూరు గ్రామాలలో జాతీయ రహదారి 67 నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆ గ్రామాలను సందర్శించి రైతుల బాధలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల్లోని నిర్వాసిత రైతులు మాట్లాడుతూ జాతీయ రహదారి 67 నిర్మాణంలో తమ గ్రామాల్లో జీవనాధారమైన రెండు పంటలు పండే సాగుభూములను మమ్ములను మోసం చేసి నామమాత్రంగా నష్టపరిహారం ఇచ్చారని తెలిపారు. రైతుల వద్దకు త్రివేణి అధికారులు వచ్చి కలియండి మీ భూములు అవసరం అని చెప్పి పాస్‌పుస్తకాలు, అకౌంట్ పుస్తకాలు తీసుకొని తమకు తెలియకుండానే రూ.20 లక్షలు విలువచేసే భూములకు కేవలం రూ.3లక్షలు, రూ.4 లక్షలు జమ చేసి చేతులు దులుపుకున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ అవసరాలకు భూములు సేకరించేటప్పుడు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం భూములు సేకరించాలన్నారు. అవేమి చెప్పకుండా రైతులను నమ్మించి భూములు తీసుకొని పెట్టుబడీదారులకి పారిశ్రామిక హక్కుల ఉపయోగపడే జాతీయ రహదారులకి అప్పగించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి 2013 భూ సేకరణ చట్టప్రకారంగా బహిరంగ మార్కెట్లో రేట్ల ప్రకారంగా భూమికి ధర చెల్లించి భూములు తీసుకోవాలని ఈ విధంగా తీసుకోవడం బాధాకరమని, మంచి పద్ధతి కాదన్నారు. ఈ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె మస్తాన్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె అన్వర్ బాషా, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్‌గా సుబ్బలక్ష్మి బాధ్యతలు



ప్రజాశక్తి-ఉదయగిరి : పట్టణంలోని మేకపాటి రాజమోహన్ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పి.సుబ్బలక్ష్మి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణ బదిలీల్లో భాగంగా కడప నుంచి ఉదయగిరికి బదిలీ అయ్యారన్నారు. ఈ సందర్భంగా ఆమెను కళాశాల యాజమాన్యం పూల బొకేలతో ఆహ్వానించి సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ నరసింహులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిఇంటికీ సంక్షేమ పథకాలు



మేనిఫెస్టోను అందజేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-సీతారామపురం
ప్రతి ఇంటి గడపకు జగనన్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైసిపి ఉదయగిరి నియోజక వర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని దేవమ్మ చెరువు పంచాయతీలో ఉపసర్పంచ్ లకిడి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ప్రముఖ శైవ క్షేత్రమైన ఘటిక సిద్ధేశ్వరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి దేవమ్మచెరువు, వేంపల్లితోక గ్రామాలలో ప్రతి ఇంటికి తిరిగి వైసిపి ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధికి సంబంధించిన కరపత్రాలను ఆయన లబ్ధిదారులకు అందించారు. పలువురు పింఛన్లు అందడం లేదని ఆయనకు ఫిర్యాదు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లను అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి పథకం పారదర్శకంగా ప్రజలకు అందుతుందని తెలిపారు. ఏ ఇంటికి వెళ్లినా వైసిపి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటామని ప్రజలు స్వచ్ఛందంగా తెలుపుతున్నారన్నారు. గత ప్రభుత్వాలు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ కేవలం మాటలకే పరిమితం చేశాయని వైసిపి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాక మరికొన్ని పథకాలను అదనంగా ప్రవేశపెట్టి ప్రజలకు చేరుస్తూ ప్రజల అభిమానాన్ని పొందిందని తెలిపారు. ఎక్కడ చూసినా జగన్.. జగన్.. జగన్.. అనే నినాదమే వినిపిస్తుందన్నారు. మాజీసిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పరిపాలనను మించేలా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలిస్తున్నాడని తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా బడుగు బలహీన వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెంటే ఉన్నారన్నారు. నిత్యం ప్రజల కోసం శ్రమిస్తూ రాజన్న రాజ్యాన్ని తీసుకొచ్చి సేవ చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి, జెడ్‌పిటిసి చెరుకుపల్లి రమణారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, వైస్ ఎంపిపి నేలటూరి సారమ్మ, ఎంపిడిఒ రంగ సుబ్బరాయుడు, తహశీల్దారు షాజియాబేగం, ఎంఇఒ మస్తాన్‌వలీ, అధికారులు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహశీల్దారు జగదీష్‌బాబు


ఉదయగిరిలో 'స్పందన'

ప్రజాశక్తి-ఉదయగిరి
రెవెన్యూ సంబంధించి మూడు అర్జీలు వచ్చాయని తహశీల్దార్ జగదీష్ బాబు పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ముగ్గురు రైతుల నుండి పొలంకు సంబంధించి మూడు అర్జీలు వచ్చాయని సంబంధిత సిబ్బందితో చర్చించి సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్పందనకు ప్రతి శాఖ అధికారి పాల్గొని స్పందనను విజయవంతం చేయాలన్నారు. ఎఎస్‌డబ్ల్యు ఆదిలక్ష్మి, వైఎస్ఆర్ క్రాంతి పథకం ఎపిఎం, శిశు సంవర్ధకశాఖ, హౌసింగ్, విద్యుత్ శాఖ, నీటిపారుదల శాఖ కొన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ

ప్రజాశక్తి-కావలి
కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి పట్టణ టిడిపి కార్యాలయంలో కావలి రూరల్ మండల టిడిపి ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో నియోజకవర్గ పార్టీ పరిశీల కులు బొమ్మి సురేంద్ర సమక్షంలో ఆర్టిఎస్ పార్లమెంటు కోఆర్డినేటర్ గొట్టిపాటి మనోరమ, నెల్లూరు పార్లమెంట్ ఐటిడిపి అధ్యక్షులు షేక్ రసూల్, నియోజకవర్గ ఆర్‌టిఎస్ కోఆర్డినేటర్ హరీష్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కావలి రూరల్ మండల క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లకు హౌస్ మ్యాపింగ్, ఓటర్ వెరిఫికేషన్, మన టిడిపి యాప్ గురించి సంక్షిప్తంగా వివరించారు.

ఎస్‌సి, ఎస్‌టి కేసుల దర్యాప్తును పూర్తి చేయాలి



ప్రజాశక్తి-కావలి : కావలి సబ్ డివిజన్ పోలీస్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులను త్వరగా పూర్తి చేయాలనీ జిల్లా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ కమిటీ సభ్యులు, న్యాయవాది ఇస్కల సాయి ప్రసాద్ కావలి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి వెంకట రమణను కోరారు. సోమవారం డి.ఎస్.పి. కార్యాలయంలో ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి పట్టణ పరిధిలో ఇటీవల కాలంలో కొంతమంది బైక్ రైడర్లు విపరీతమైన శబ్దాలతో ట్రంకురోడ్డు మీద, ఇతర చిన్నచిన్న సందులలో అమితమైన వేగంతో వాహనాలు నడుపుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా ట్రంకురోడ్డులోని రద్దీ ప్రదేశాలలో అక్రమ పార్కింగ్లు చేసి పాదచారులకు, ట్రాఫిక్‌కు అంతరాయంను కలిగిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఇటీవల కాలంలో ఆటోలలో ఆటో డ్రైవరు, డ్రైవరుకు అటు ప్రక్క ఇటు ప్రక్క జనాలను ఎక్కించుకొని, స్పీకర్లు ఆన్ చేసుకొని విపరీతమైన వేగంతో పయనిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా బస్టాండు పరిసర ప్రాంతాల దగ్గర, ఒంగోలు బస్టాండు దగ్గర, సినిమాహాలుల దగ్గర, విష్ణాలయం వీధి దగ్గర, కోర్టు కూడలి దగ్గర ప్రధానమైన చిన్న చిన్న రహదారుల దగ్గర అక్రమ పార్కింగ్ చేసి ప్రజలకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు వాహనదారులు ఇబ్బంది కలిగిస్తున్నారని తెలిపారు. కావున ప్రధాన కూడలిలో ప్రతినిత్యం పోలీస్ రక్షణ ఏర్పాటు చేసి మితిమీరిన వేగంతో వెళుతున్న వాహనాలను, శబ్ద కాలుష్యంతో ప్రజల మధ్య వాహనాలు నడుపుతున్న వాహన దారులను అరికట్టి ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.